# పురుషోత్తమం - ప్రమద సేవా సర్వీసూ !

- పన్నాల సుబ్రహ్మణ్య భట్టు



తల్లీన రాజ్యంలో స్త్రీల పాలన మొదలై 49 సంవత్సరాలైంది. వచ్చిన వెంటనే స్త్రీ పాలకులు పూర్వ పాలనా వ్యవస్థ బదలీలో ఉండే చికాకులేమీ పట్టించుకోలేదు. స్త్రీల రాజ్యాంగం రాసుకున్నారు. స్త్రీల న్యాయ వ్యవస్థ పెట్టుకున్నారు. అన్ని రకాల రిజర్వేషన్లు తొలగించారు. రాజ్యం భోజ్యం అంతా స్త్రీలదే. కొత్తగా మగవారికి ఉద్యోగాలు లేవు. చాలాకాలంగా స్త్రీలకు జరుగుతూ వచ్చిన అన్యాయాలు తొలగిపోవాలంటే కొన్ని సంవత్సరాలపాటు పురుషులకు ఉద్యోగాలివ్వమన్నారు. ఈ ఉద్యోగాలలో వేటికీ పురుషులు అర్హులు కారన్నారు. కొత్త కోణం నుంచి సమస్యలు అవలోకిస్తున్నామన్నారు.

ఆ అడకఖణా. ఆలోచన. పొదుపు అనుశీలన. అనుశాసన ప ర్వాలన్నీ స్త్రీలకు కరతలామలకం కనుక ఆడవారికే అవకాశాలు వచ్చాయి. సివిల్ సర్వీసెస్ పరీక్షలను ప్రమదసేవా సర్వీసెస్‌గా ప్రకటించారు. వాటిలో రకరకాల గ్రేడుల్లో అందరూ స్త్రీలే ఉద్యోగాలు చేస్తున్నారు. కానీ భారీ ఫైళ్లు ఎత్తటానికి. మంటల్లో దూకటానికి. కరెంటు పోతే పది అంతస్తులు ఎక్కడానికి కొందరు పురుషులు కావలసి వచ్చారు. సాధ్యమైనంత వరకు ఆడవారినే ఈ ఉద్యోగాలలో నియమించుకుంటున్నా, కొన్నిటిని పురుషులు భర్తీ చేయక తప్పలేదు. అలాంటి సేవల్లో మాత్రం 'పురుషులకు ప్రాధాన్యం' అని ప్రకటించలేదు. 'పురుషులు దరఖాస్తు పెట్టుకొనడానికి ప్రోత్సహింప బడుదురు' అని మాత్రం ప్రకటిస్తూ వచ్చారు. 40 సంవత్సరాలుగా పురుషులకు ఉద్యోగాలు లేకపోవడంతో తల్లీన రాజ్యం అల్లకల్లోలమైపోలేదు. పురుషులు ఆందోళన చేపట్టలేదు. ఎందుచేతనంటే న్యాయ వ్యవస్థ మార్చిన తర్వాత చేసిన మొట్టమొదటి చట్టమే పురుషుల ఆందోళన చెల్లదని. నోరెత్తితే నూరేళ్ల బందిఖానా, ఆ పాలకులకు వ్యతిరేకంగా అరిస్తే అరవై సంవత్సరాలు పాఠశాలలు లేనిచోట కారాగారం. దానినీ భరించటానికి కొందరు పురుషులు సిద్ధంగా ఉంటారేమోనని తోచి అధికరణ 36 కింద పురుషుల సంతానంలో మగపిల్లలకు 40 సంవత్సరాలు విద్యావకాశాలు లేకుండా తేలికపాటి కార్మిక శిక్ష విధించారు. ఈ కార్మిక శిక్షలో 20 రకాల వృత్తులు చెప్పారు. ఇటువంటి వృత్తులున్న చోటకు తండ్రుల నుండి మగ సంతానాన్ని వేరు చేసి శిబిరాలకు పంపివేస్తారు. దూడలకు గడ్డి వేయడం. ఆ చుట్టుపక్కల తండాలలోని పశువుల పేడ తీయడం. గ్రామవాసుల వంట సామాగ్రి తోమడం వంటి కార్మిక శిక్షలు మగ సంతానానికి వేస్తారు. తండ్రి చేసిన ఆందోళనకు మగ సంతానం బలి అయిపోయే విధానం వచ్చిన తర్వాత పురుషులు ఆందోళన చేపట్టే మాటే మరిచిపోయారు.

చట్టసభలో ఏ చట్టానికీ వ్యతిరేకత లేదు. అందరూ స్త్రీలే సభ్యులు. అన్ని పత్రికలూ స్త్రీలవే. చట్టాలు రాసేవారు, అమలు పరిచేవారు స్త్రీలే.

అటువంటి తల్లీన రాజ్యంలో దశరథ కుమారుడికి ఉద్యోగ అవకాశం వచ్చింది. పురుషోత్తం ఎన్నో విద్యాబుద్ధులు నేర్చాడు. స్త్రీవాద స్మృతి, స్త్రీల న్యాయ వ్యవస్థ, స్త్రీల ఆధునిక చరిత్ర, స్త్రీ కవిత్వం, స్త్రీ నాట్యం, పురుష వ్యతిరేక సాహిత్యం, స్త్రీ స్వాతంత్ర్య పోరాట గాథలు - అన్నీ పుక్కిట పట్టాడు. దశరథుడు ఒక స్త్రీవాద పత్రికలో బంట్రోతుగా పనిచేస్తూండేవాడు. అతని ఉద్యోగం ఊడటానికి తను చేసిన పెద్ద తప్పు ఒకటుంది. స్త్రీవాద పత్రికను అతను పొరపాటుగా పేజీవిప్పి చదువుతుండగా సంపాదకురాలు చూసింది. చదివినందుకు దశరథుడి ఉద్యోగం పోలేదు కానీ, అతను పత్రిక చదువుతూ చికాకుగా పెదవులపైకి

## గిన్నెస్ బుక్‌లోకి ఎక్కనున్న మేడమ్

నలభై చిత్రాలకు దర్శకత్వం వహించి, 270 చిత్రాల్లో నటించిన మేడమ్ 'విజయనిర్మల' త్వరలో 'గిన్నెస్ బుక్' లోకి ఎక్కనున్నారు. నలభై చిత్రాలకు దర్శకత్వం వహించిన మహిళలలో 'విజయనిర్మల మినహా' ప్రపంచ సినీ చరిత్రలోకి ఇంకెవరూ లేరు. అరుదైన ఈ ఘనకార్యాన్ని సాధించిన విజయనిర్మల రికార్డును ఇప్పట్లో మహిళ అందుకోవటం జరక్కపోవచ్చు!


సేకరణ: ఎస్.ఆర్.ఆర్. (హైదరాబాదు)



చేతులు వచ్చేటట్టుగా విసురుకున్నాడు. సంపాదకీయాన్ని దశరథుడు అవహేళన చేశాడని ఆమె వాదన. దోమను విసురుకుంటూ తాను చికాకు పడ్డానని దశరథుడు వాదించలేదు. మూగగా రోదించాడు. చేతులు జోడించాడు. అతను నోరెత్తకుండా ఉద్యోగం వదులుకొనడానికి సిద్ధపడటంతో పురుషోత్తమానికి కార్మిక శిక్ష పడలేదు. పురుషోత్తమం విద్య కొనసాగింది.

దశరథుడు ఆఖరి రోజులలో పురుషోత్తమంతో "నాయనా! అన్ని స్త్రీ విద్యలూ నేర్చుకో! ఈ రాజ్యంలో నా కొడుకు ఉద్యోగం చేయాలి. నేను నాల్గవ తరగతి ఉద్యోగిగానే ఉద్యోగం విరమించాను. నువ్వు మాత్రం ప్రమద సేవా సర్వీసెస్‌లో ఉద్యోగిగా చేరు. ఇది నా ఆఖరి కోరిక!" అన్నాడు.

అప్పటి నుండి పురుషోత్తమానికి ప్రభుత్వంలో ప్రమద సేవా సర్వీసెస్‌లో ఉద్యోగం సంపాదించడమే ధ్యేయం. మూడు సంవత్సరాలు రకరకాల సంస్థలలో స్త్రీల వద్దే శిక్షణ పొంది పరీక్షలు రాశాడు. రీత పరీక్షల్లో



మాధవి: ఏమండీ! ఈరోజు మీరు మెచ్చుకునే పని చేశానండీ!

మూర్తి: ఏవిటా పని?

మాధవి: నాలుగు పట్టు చీరలు ఫ్రీగా తెచ్చానండీ!

మూర్తి: అదెలా సాధ్యమైందే?

మాధవి: ఒక దువ్వెన కొంటే పట్టుచీరలు ఫ్రీగా ఇచ్చారు.

మూర్తి: దువ్వెన వెల ఎంత?

మాధవి: 12.000/- రూపాయలేనండి!

మూర్తి: ...! ...! ...!

-ముద్దా రమణమూర్తి(అనంతపురం)

ప్రతిసారీ నెగ్గేవాడు కానీ ఇంటర్వ్యూల్లో ఎప్పుడూ విఫలమయ్యేవాడు. మొదటిసారి ఇంటర్వ్యూలో వంటల గురించి అడిగారని నాలుగైదు హోటళ్లలో పనిచేసి అనేక విశేషాలు సేకరించాడు. ఆవ-బెల్లం కూరలో పెట్టవచ్చు అని శాకాహార పాండిత్యం పుక్కిట పట్టాడు. బిరియానీకి, పలావుకి గల భేదాలు ఆరు నెలలు అధ్యయనం చేశాడు. తందూరీలో మసాలా ఎలా కూర్చాలో హర్యానా వెళ్లి తెలుసుకున్నాడు. పాము ముక్కల పులుసు ఎలా తయారుచేయాలో చైనా రెస్టారెంట్‌లో ఊడిగం చేసి గమనించాడు.

రెండవసారి ఇంటర్వ్యూలోనే విఫలమయ్యాడు. ఈసారి స్త్రీ ప్రసూతి సమస్యల మీద గుచ్చిగుచ్చి అడిగారు. పురుషోత్తం ఎంత ధైర్యంగా జవాబులు చెప్పినా ఇంటర్వ్యూలో నెగ్గలేకపోయాడు. 'పుస్తక జ్ఞానం చాలదు 'పురిటి విద్య అపారం' అని ఇంటర్వ్యూ బోర్డు మెంబర్లు విమర్శించారు. పురుషోత్తమానికి మనసు వికలమైపోయింది. ఈసారి తప్పకుండా నెగ్గాలనే కాంక్షతో స్త్రీ ప్రసూతి విద్యలో నిష్ణాతుడైన మగ డాక్టరు వద్ద థియరీ నేర్చుకున్నాడు. ఆడవారి పురిటి సమస్యలను పుస్తకాల నుండి నేర్చుకున్నాడు. ఎంతైనా స్వీయ అనుభవానికి మించింది లేదు. పురుషోత్తమానికి ఎన్నో అనుమానాలు వచ్చాయి. అవి ఆ మగ డాక్టరు తీర్చలేదు. ఆరు నెలలు గడిచిన తర్వాత పురుషోత్తమం "నేను లేబరు గదిలోకి రావచ్చా?" అని అడిగాడు. అందుకు ఆ మగ డాక్టరు - "నాయనా! ఈ విద్యలో అందరూ స్త్రీలనే ఆశ్రయిస్తారు. ఆపరేషను చేసి బిడ్డను తీసే సమయంలో ప్రమాద స్థితి వస్తేనే కానీ నన్నే లోపలికి పిలవటంలేదు. ఔత్సాహిక విజ్ఞానం కోసం నిన్ను పురిటి గదిలోకి తీసుకువెళ్తే నా ఉద్యోగం ఊడుతుంది!' అన్నాడు.

పురుషోత్తమం అలా ఒక మంత్రసాని వద్దకు,

## యాక్షన్ హీరోగా జగపతి బాబు



'95 లో మంచి హిట్స్ ఇచ్చిన జగపతిబాబు ఈ సంవత్సరంలో 'యాక్షన్‌హీరో'గా ఒక చిత్రంలో నటించనున్నట్టు తెలిపారు. ఇద్దరు హీరోయిన్లతో హిట్స్ కొట్టిన జగపతి బాబు యాక్షన్ చిత్రంలో కూడా ఇద్దరు హీరోయిన్లే వుంటారని చెబుతున్నారు. ఈ సంవత్సరం కూడా మంచి కథాబలం గల చిత్రాల్లో నటిస్తున్నట్టు జగపతిబాబు చెప్పారు. ప్రేమికుని పాత్రల్లోనే కాకుండా యాక్షన్ హీరోగా కూడా 'బాబు'' సక్సెస్ కావాలని కోరుకుందాం!

ఎస్.ఆర్.ఆర్. (హైదరాబాదు)

అడవుల్లో నాటు వైద్యం చేసే కొండతల్లి వద్దకు శిక్షణ కోసం మరొక మూడుమాసాలు తిరిగాడు. ఈసారి ఇంటర్వ్యూలో ఏ ప్రశ్నలు వేసినా సిద్ధంగా ఉన్నానని ఆనందించాడు, అతని ఆనందం అయిదు నిముషాలలో దుఃఖంగా మారింది. ఈసారి ఇంటర్వ్యూలో ఆడ మెంబర్లు అంతా స్త్రీ పూజా విధానం, మగవారి ఆధిక్యం మీదే ప్రశ్నలు మళ్లించారు. బౌద్ధ భిక్షులతోపాటు పూజలు చేసే మాచలదేవి వివరాలు అడిగారు. గార్గి కాలానికి, తాపసికుల కాలానికి మధ్య వచ్చిన విగ్రహారాధనలో స్త్రీలు అవలంబించిన శాక్తేయ ధోరణులను అడ్డుకున్నదెవరో చెప్పమన్నారు. పురుషోత్తం ఈసారి పడిన ఆవేదన అంతా ఇంతా కాదు. నిజమే ప్రమద సేవా సర్వీసెస్‌లో ఉద్యోగం చేయాలనుకున్నప్పుడు ఇవన్నీ తెలుసుకోవటం అవసరమే. ఈపాటి చారిత్రక దృష్టి లేకుండా, తయారీ లేకుండా ఇంటర్వ్యూకి వెళ్లడం తనదే పొరపాటని లెంపలు వేసుకున్నాడు. "స్త్రీల •పూజా విధానాలు-అద్భుత రహస్యాలు'' "ఇవి తెలుసుకుని రాకపోవడం మీరు చేసిన పొరపాటు'' అని బోర్డు మెంబరు అన్న మాటలు పురుషోత్తమం చెవుల్లో గింగుర్లు కొడుతున్నాయి.

ఈసారి పురుషోత్తమం ఏ దేవాలయాన్నీ వదిలిపెట్టలేదు. ఏ స్త్రీ కుడ్య చిత్రన్నీ వదలలేదు. ఏ స్త్రీ మూర్తి శిల్పాన్నీ అధ్యయనం చేయకుండా ఇంటర్వ్యూకు వెళ్లలేదు. పాళీ భాషలో, అరబ్బీ మూలాలలో, జపాను జెండాల్లో, చైనా చిప్పల్లో ఉన్న ప్రతి స్త్రీల అర్చనా పద్ధతులని అధ్యయనం చేశాడు. నల్లమలై కొండల్లో విరిగిన కొండల చాటున ఉన్న స్త్రీ విగ్రహాలను చూశాడు. ఆఫ్రికా మంత్రాల దాకా నోట్సు సంపాదించాడు. వెయ్యి సంవత్సరాల బబుష్కా స్మృతుల తెలుగు అనువాదం కూడా తిరగేశాడు. రష్యాలో నాయనమ్మలు మనవలకు చేసిన సేవల గ్రంథాలవి. ఎక్కడైనా స్త్రీల ఆచారాల్లో, పూజా విధానాల్లో ఏ రహస్యాలు తనకు తెలియకుండా మిగిలిపోతాయో అనే ఉత్కంఠతతో ఈసారి మళ్లీ ఇంటర్వ్యూకి వెళ్లాడు. ప్రమద సేవా సర్వీసెస్‌లో ఉద్యోగం సాధించటానికి పురుషోత్తమానికి ఇదే ఆఖరి అవకాశం. దశరథుడి కోరిక తీర్చడానికి ఇదే తుది ప్రయత్నం. ప్రమద సేవా సర్వీసులో చేరాలంటే పురుషోత్తమానికి ఓపిక ఉన్నా, వయసు లేదు. 35 సంవత్సరాలు నిండటంతో ఇక ఈ ఉద్యోగానికి వయఃపరిమితి దాటిపోతుంది. కేంద్ర ప్రభుత్వ భవంతిలో 36వ అంతస్తులో 136వ గదిలో పురుషోత్తంది 36వ సీటు. ఆ పూట 11వ అభ్యర్థిగా అతనిని పిలుస్తున్నారు. మధ్యాహ్నం మూడున్నర గంటలయింది. అంతకుముందు నంబరు దాస్‌ది. ఒరిస్సా మనిషి తన్నుకుపోతాడేమోనని ఆంధ్రా పురుషోత్తమానికి ఆందోళనగానే ఉన్నది. ఈ మహాపాత్రలు అపాత్రంగా వెంకటేశ్వర్రావులకు లభించే ఉద్యోగాలను తన్నుకు పోవడం మామూలే. తనని తమిళుడు అనుకుని ఒకరిద్దరు పలకరించారు. అరవంలో మాట్లాడ లేకపోవడంతో కొంచెం వెనక్కి తగ్గారు కానీ ఈ దాసు ఇట్టే పసిగట్టేశాడు.

మాయదారి అడవులు కలిసిపోవడంతో ఆంధ్రా, ఒరిస్సా ప్రాంతాల్లే కాదు, మనుషుల్ని కూడా ఒకలాగే చూస్తున్నారు. 9వ నంబరు మలహోత్రా ఎంత వెటకారంగా చూశాడో! చలి లేకపోయినా, దుక్కటి కోటు, గారపన్ను. "బీ బ్రేవ్'' అంటూ దాసు వెళ్లాడు. తనకు మూడోసారి ప్రయత్నం చేసినప్పుడు కూడా ఇంతటి టెన్షన్ లేదు. భీతి అంటే కాదనిపిస్తోంది. ఆఖరి ఛాన్స్ అనే ఆత్మదైన్యం అనవచ్చా? చేకూరి విచికిత్స ఎందుకు గాని, నిజానికి గ్లానితో బాధపడుతున్నట్లు నిర్ణయించుకున్నాడు పురుషోత్తమం. బహుశా శోభనం గదిలో సినిమా తార చూపుతున్న కంగారు ఫీలింగ్ లాంటిదేదో కలుగుతున్నది. 'నా మొహం! అక్కడ పదిమంది విచెస్ ఉంటారు. లేదు, 'డచెస్'‌అనాలేమో. రానురాను మగపురుషులు ఇంటర్వ్యూ బోర్డులో ఉండటం మానేశారు. ఉండీ ఏం ప్రయోజనం? తాను మొదటిసారి ఇంటర్వ్యూలో చకచక సమాధానాలు చెప్పినప్పుడు కూడా ఆ కళ్యాణీరాయ్ ఏం చేశాడు? "ఈస్ట్ ఆర్చిపోగేలో స్త్రీవాద భేరీ విన్నావా?'' అని స్త్రీల ఉద్యమాలవైపే బండి నడిపాడు. తాను జర్మన్ గీర్ ప్రభావం గురించి చెప్తుంటే ఆ దీవుల్లో తన మహాయాత్ర గురించి ఉపన్యాసం చెప్తూంటే తన మాటలను మిగిలిన ఆడ సభ్యులు కూడా విననీయకుండా చేశడు. మగవాడికి మగవాడే శత్రువంటారు అందుకే. ఈసారి రామా పిళ్లై ఉన్నాడట. ఒకే ఒక మగ సభ్యుడు. వాడైనా తనని మంచి ప్రశ్నలు వేస్తే బాగుండును. అంతుకు ముందుసారి పాపం బాగానే అడిగాడు' పురుషోత్తమం మనసు పరిపరివిధాలుగా పోతున్నది. మంచినీళ్లు తాగి టేబుల్ మీద పెట్టాడు. చిన్న చప్పుడైంది. కొంప మునిగినట్లు మగ రిసెప్షనిస్ట్ పెదవులమీద చేయి వేసి "ష్'' అన్నాడు. 'వెధవ దంత్యాలొకటి వీడి బతుక్కి!' అనుకున్నాడు పురుషోత్తమం.

దాసు హుషారుగా బయటికి వస్తూ "గుడ్‌లక్!'' అంటూ ప్రోత్సాహమిచ్చాడు. బాగానే చేసినట్లున్నాడు. ఆశగా దాసుకేసి కనులెగరేశాడు.

"ఈసారి నాకు వస్తుందనుకుంటాను!'' అన్నాడు. మయూర్భాంజి పళ్లా వీడూను.

"మాగధి పురుషోత్తమన్!'' అంటూ గుమాస్తా నెమ్మదిగా తన దగ్గరకు వచ్చాడు.

పురుషోత్తమం ఇంటర్వ్యూ గదిలోకి వెళ్లాడు. నకార పొల్లు గురించి గొడవ పడదలచుకోలేదు. మూడ్ చెడిపోతుందనిపించింది. 'ఇంటర్వ్యూలో విజయ సోపానాలు సెవన్' అని పుస్తకం వివరించిన ఊర్మిళా జోషి ఏం చెప్పింది? పెరూలో పెన్నిధి, పెన్నిధిగా ఫాక్టు, పరిశోధనగా ఫిక్షను చెప్పమంది. కొంత పేరు వల్ల,

### మ్యాడ్ కరెన్సీ

మితిమీరిన శృంగార కామకేళీ కలాప సల్లాపాలకు డెన్మార్కు దేశాన్ని భూతల స్వర్గంగా రసికప్రియులు అభివర్ణిస్తూ లొట్టలేస్తుంటారు. వారి ఆశలకనుగుణంగా ప్రభుత్వం కూడా తగు ప్రోత్సాహాన్ని అందించడంవలన నైట్ క్లబ్బులు, విలాస మందిరాలు మొదలైన ప్రోత్సాహకాల్ని ప్రోది చేస్తున్నది.

విదేశీ యాత్రీకుల్ని విశేషంగా ఆకర్షించాలనే మిషతో అందగత్తెలుగా పేరొందిన 20 మంది మోడల్స్ నగ్న చిత్రాల కరెన్సీ నోట్లను ప్రయోగాత్మకంగా ముద్రించగా విశేషమైన ఆదరణ లభించిందట!

-ముద్దా రమణమూర్తి (అనంతపురం)

కొంత ఊరు వల్ల, కొంత కథ వలన కబుర్లు చెప్తూ మౌఖిక పరీక్షల్లో నెగ్గవచ్చని ఎన్నో ఉదాహరణలు విసిరింది. శిక్షణ వేరు. ఇంటర్వ్యూ శిక్ష వేరు.

ఈసారి పోయేదేముంది? భయపడకూడదని నిర్ణయించుకున్నాడు. ఏమి అడిగినా జవాబులు చెప్పి సమర్థించుకోవాలి, సమర్థన మితిమీరకూడదు. నిజమే. ఈ ఒక్కసారి నెగ్గితే మౌఖికంలో ఎలా నెగ్గుకురావాలో రావుగారికే పాఠాలు తను చెప్పగలడు. మూడుసార్లు మౌఖికంలో .... అపశ్రుతి ఎందుకు గాని, ఈ నాలుగవసారి విజయలక్ష్మిని వరించకపోతే తనకు కొట్టే గతి. కోటగుమ్మం సెంటరులో కిళ్లీ కొట్టు పెట్టుకొనడం మంచిది. నో ...! ఈ నాలుగవసారి నెగ్గి తీరాలి. తలుపు తెరిచి లోనికి విజయం చేసే ముందు పురుషోత్తమం ఒక్కసారి ముఖం తుడుచుకున్నాడు. 'బి కామ్! హేపీగా చేయి! ఎవరు ఏమడిగినా ఒక్కడున్నాడు. రామా పిళ్లై. తనకు చేయుతనిచ్చే ప్రశ్న వేయడా?' అనుకున్నాడు.

మయసభలో ప్రవేశించాడు. నవ్వులు వినబడలేదు కాని చల్లగా ఉంది. ఎనిమిది మంది స్త్రీ ప్రభువులు, ఒక్క పురుషుడు. ఎస్! రామాపిళ్లై కూడా ఉన్నాడు. పురుషోత్తమం నవ్వుతూ లోపలికి వెళ్లాడు. సుప్రభాత పలకరింపులు అయ్యాయి. ప్రశ్నలు, కుశలాలు మొదలయ్యాయి. పురుషోత్తమం జీవితమంతా చర్చకు వచ్చింది. హాబీలు వచ్చాయి.

"చిత్రమే. నాన్నగారు క్లాస్ ఫోర్ ఉద్యోగి. అయన చాలా గట్టి కాయ అనుకుంటాను. నాన్నగారి గురించి చెప్పండి!" అందొక స్త్రీ సభ్యురాలు.

"ఆయన జీవితం ఒక ఆదర్శం. మా అందరికీ వండి ఆఫీసుకు వెళ్లేవారు. ఆఫీసుకు వెళ్లి చిన్న ఉద్యోగం చేసినా ఆయన బాగా చదువుకున్నవారు. స్త్రీ సూక్తం ..." అని ఆగాడు పురుషోత్తం. రండి నా దారిలోకి అన్నట్టు. వీళ్లకు తెలియని దారిలోకి తెస్తే కాని కుదరదు అనుకున్నాడు. "అవును ... పురుష సూక్తం రాసినవారు, స్త్రీసూక్తం రాసినవారూ ఒకరేనంటారా?" అని అడిగింది మరొక స్త్రీ ప్రశ్నగా.


"మాధ్విక్ కల్టులో శాక్తేయం రాక మునుపు కథ ఇది. దీక్షా సమయంలో కుట్టి పన్నా అనే రాజ్ఞి మాగధి భాషలో చెప్పిన సూక్తులు దీనికి ఆధారమంటారు" అన్నాడు పురుషోత్తం.

"ఇంటరెస్టింగ్‌గా ఉంది! స్త్రీ సూక్తం స్త్రీలు మాత్రమే ఎందుకు చదివేవారు? పురుష సూక్తం రావటానికి గల యోగ అవకాశాలు ఎలా ప్రచారం పొందాయి?" అని అడిగింది మరొక సాధ్వి.

పురుషోత్తం చిక్కుల్లో పడబోతున్నానని గ్రహించాడు. కొంచెం నిదానంగా 'దీంట్లో నేను అంత ప్రత్యేక కృషి చేయలేదు కాని, 'శంకరా మిస్టిఫైడ్' అనే చిన్న గ్రంథం నాకు సరస్వతీమహల్ గ్రంథాలయం వెనుక గుట్టలో కనబడింది. స్త్రీ ఆధిక్యభావం ప్రచారం కాకుండా తుండిపి అనే ఇప్పటి ఉడిపివారిలోని కొందరు పండితులు పురుష సూక్తానికి బీజాలు వేశారు. స్త్రీ సూక్తం పురుషునికంటె ఆధిక్యంలో ఉంచగల స్త్రీ ఉపయోగ గ్రంథంగా పఠించాలని ప్రచారం చేశారు. అదొక ఎర. కొనసాగింది. బ్రహ్మపదార్థావలోకనం పురుషసూక్తం ద్వారా సాధించవచ్చని విభజించారు. రెండు వర్గాలకు అప్పట్లో ఆమోదయోగం అది" అని నవ్వాడు పురుషోత్తం. 'యోగం' అనే మాటని నొక్కి పలకడంతో ఆ స్త్రీ మూర్తి "యువర్ టర్న్. మీరు ప్రశ్నించండి రామా పిళ్లై!" అన్నది.

పురుషోత్తమానికి నమ్మకం పెరుగుతోంది. వరవాలేదు పిళ్లై గారు మగ ప్రశ్నలే అడుగుతారనుకున్నాడు. "ఒక్కసారి భ్రష్ట యోగానికి వద్దాం! యోగ రూపాలలో ఎందుకు దీనికింత ప్రచారం వచ్చింది. దీని చారిత్రక విశ్లేషణ ఏమైన చెప్పగలరా?'


## భీముడు



రాధ: మా ఆయన భీముడులాంటివారు.
ఆండాళ్: అబ్బ! అంత బలవంతుడా?
రాధ: కాదు... అంత బాగా వంట చేస్తారు.
ఆండాళ్: ...? ...? ...?

-కలపర్తి సత్యం (ఏలూరు)

# వచ్చేవారమే



' అన్నాడు పిళ్లై.

స్త్రీలు అడిగిన యోగాంశాలని అవధానిలా ఆమోదయోగంగా విడగొట్టుకుంటే పిళ్లై తనని కూపంలోకి లాగుతున్నాడని పురుషోత్తం బెంగపడ్డాడు. తట్టుకుని, కూడగట్టుకుని "అవినీతి, లంచగొండితనం ఎప్పుడూ స్త్రీ ముద్రతో లేవండీ! బౌద్ధ సన్యాసినులను దారి మళ్లించింది భిక్షు జాతి. కాని వారి వల్లనే భ్రష్టయోగం కలిగిందని తరువాతి తరం భిక్షువులు, పీఠాలలో ప్రచారం చేశారు. ఇది చాలా దుస్సేవ. కావాలని ప్రచారం చేశారు. అది కొనసాగింది" అని పురుషోత్తం మంద్రంగా, గంభీరంగా జవాబిచ్చాడు.

ఈసారి కూడా పురుషోత్తం ఎత్తు పారింది. మరొక స్త్రీ ప్రశ్న వేయసాగింది. "మీరు చాలా సాధికారంగా జవాబులు చెప్తున్నారు. అలాగే కానీయండి. మీరు మగాడి పురుషోత్తం కదా! ఈ పేరు ఎలా వచ్చింది? సరదాకి చెప్పండి. మగాడి పురుషోత్తం నేను సరిగానే పలికానా?" అంది నవ్వుతూ.

పురుషోత్తమం ఇరుకున పడ్డాడు. స్త్రీ సభ్యురాలిని దిద్దటం ఇష్టం లేదు. తన పేరు తప్పు పలికారని చెప్తే ఏమనుకుంటుందో అని ఊరుకుని, వివరణ ఇవ్వసాగాడు.

'ఆ పేరు అంటే నాకిష్టం. అందరికీ తమ పేరు ఇష్టంగానే ఉంటుంది కదా! అదొక బలహీనత కావచ్చు. ఒక్కసారిగా ఆ పేరులో మన భాష ప్రయుక్త దేశం నాకు గుర్తొస్తుంది. మాగధి శూరసేని, తులు- ఇటువంటి భాష ప్రశాఖ ప్రచురిల్లిన మన దేశంలో మాగధి భాషకు ప్రత్యేకత ఉన్నది. చాలాకాలం క్రితం మా పూర్వీకులు అక్కడినుండి జమలాపురం వచ్చినా ఆ పేరు మార్చుకొనలేదు. పంచచామరం వంటి భాషలు" అని స్వప్నంలో చెప్పినట్లు పురుషోత్తమం జవాబు చెప్పాడు.

"మిస్టర్, మగాడి పురుషోత్తమం! ఇక సంక్షేమ విషయాలకు వద్దాం! ప్రమద ప్రత్యేక బీమా పథకం ప్రతి గర్భస్రావానికి 10 వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించటానికి చట్టం వీలు కలిగిస్తున్నది. కానీ కొన్ని సంఘాలు ఇందుకు వ్యతిరేకిస్తున్నాయి. మీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగారు మరొక సభ్యురాలు.

"ఆ సంఘాలు దీన్లో ఉన్న కష్టనష్టాలను సరిగా అర్థం చేసుకొనలేక వ్యతిరేకిస్తున్నాయండి. ప్రసూతి ఆనందదాయకం. గర్భస్రావం వదిలే జాలి నీడలు, కష్టాలు ముఖ్యంగా స్త్రీ, పరివార సభ్యులకు చాలా విషాదం కలిగిస్తాయి. చట్టం మంచి సంక్షేమ పథకం నిర్దేశించింది. గర్భస్రావంపై మనకున్న అసహనం వలన ఈ వ్యతిరేకత ఏర్పడిందనుకుంటాను. నెమ్మదిగా గర్భస్రావానికి అనుకూల పరిస్థితులు వస్తాయి. ఈ ప్రతిఘటన తగ్గుతుంది" అన్నాడు పురుషోత్తం.

"మన గృహ ఉత్పత్తుల రేటు ఆరుశాతం కంటె పెరగకపోవటానికి కారణాలు క్లుప్తంగా చెప్పగలరా!" అని ప్రశ్నించారు మహిళా సభ్యులలో అధ్యక్షురాలు.

"చాలామంది ఆర్థికవేత్తలు విదేశాలలో కూడా మగవారెక్కువ. అందువలన ఆర్థికశాస్త్ర అధ్యయనంలో ఈ ఉత్పత్తి రేటు స్త్రీల శ్రమ వలన వచ్చిన ఉత్పత్తులకు విలువ కట్టలేదు. ఆదాయాన్ని నిర్ణయించటంలో, పొదుపు నిర్ణయించటంలో స్త్రీల ఉత్పత్తి విలువల పునఃపౌనకలను అమెరికా ఆర్థికవేత్తలు ఇప్పుడిప్పుడే పరిగణనలోనికి తీసుకుంటున్నారు" అన్నాడు పురుషోత్తమం. అతని మాటల్లో విజయగర్వం. సభ్యుల మొహంలో సంతృప్తి. రామా పిళ్లాయి కూడా చిరునవ్వు నవ్వాడు. మౌఖిక పరీక్ష ముగిసింది. పురుషోత్తం గది నుండి బయటికి వచ్చాడు.

పురుషోత్తమం చాలా హుషారుగా ఉన్నాడు. భవంతి ప్రాంగణంలో గడ్డిపరుపు మీద పచార్లు చేస్తూ ఎవరెస్టు శిఖరంఎక్కినట్లు అడుగులు వేస్తున్నాడు. ఇంటర్వ్యూ తర్వాత మనసుకు ఎప్పుడూ ఇంత తృప్తి కలగలేదు. అప్పుడప్పుడూ తండ్రి దశరథుడు ఆశీర్వదిస్తున్నట్లు ఆనందబాష్పాలతో కళ్లు ఆర్ద్రం చేసుకున్నట్లు కనబడుతున్నాడు. దగ్గర్లోనే కారుల చప్పుడు. స్త్రీ సభ్యులు ఒకరొకరే వెళ్లిపోతున్నారు.

"సీ యు మిస్టర్ రామాపిళ్లయి" అని కార్లోంచి రామాపిళ్లయిగారికి ఎవరో సభ్యులు, వీడ్కోలు చెప్తున్నారు. అందరూ వెళ్లిపోయారు. రామాపిళ్లయిగారు కారు కోసం చూస్తున్నారు.

పురుషోత్తం ఆయనవైపు అడుగులు వేశాడు "మిస్టర్! పురుషోత్తం" అంటూ నెమ్మదిగా పిళ్లయి పలకరించాడు. పురుషోత్తం ఏదో అడగబోయాడు. పిళ్లయి "మీరు బాగా ఇంటర్వ్యూ చేశారు. మీ ముందు దాస్ చిత్రమైన మనిషి. శ్రీకంఠదాస్. ఒరియా వాళ్లు అసాధ్యులు. మా అమ్మ నన్నెప్పుడూ కాంతాదాస్ అంటుంది అంటూ పదే పదే చెప్పుకున్నాడు. మరి నువ్వు మాగది వివరాలు ఇచ్చావుకాని నీ పేరు సరిగా చెప్పుకోలేదేమీ. నిన్ను వాళ్లంతా పురుషవాది అనుకున్నారు. అసలే పురుషోత్తం పేరు. దానికితోడు మగాడి ఇంటి పేరా! అంటే మట్లాడలేదు. నీ భాషల వివరణ వారు అసందర్భం అనుకున్నారు సుమా. ఇంటర్వ్యూ బాగా చేశావ్. కానీ వచ్చేసారైనా పేరు సరిగా చెప్పు. పురుష భావజాలాన్ని పరిమితుల్లో ఉంచుకో. 'మగాడి' కాదు మగధి పురుషోత్తం కదా!" అన్నాడు.

కారు వచ్చింది. రామాపిళ్లయి వెళ్లిపోయాడు. ఆయన తన పేరు అదికాదని ఎప్పుడూ అనలేదు. పురుషోత్తం కూడా తన పేరు ఎవరు ఎలా పలికినా కాదనలేదు. ప్రమద సేవా సర్వీస్ తన ఇంటి పేరు వల్ల జారిపోతుందని దశరథ తనయుడే కాదు. దశరథుడూ ఊహించలేదు. ఈ దేశంలో రాములవారి కష్టాలు ఇంక తీరవు.



## గ్లిజరిన్ లేకుండా కన్నీరు పెట్టిన తార

అనేక చిత్రాలలో తన టాలెంట్‌ను నిరూపించుకుని ప్రముఖనటిగా ఎదిగిన మీనా, 'పంజరం' చిత్రం షూటింగ్‌లో నటిస్తూ, గ్లిజరిన్ లేకుండా నిజంగానే ఏడ్చేసింది. మధ్యతరగతి కుటుంబాల్లోని మహిళలకు ఏ విధమైన కష్టాలు ఉంటాయో 'పంజరం' చిత్రంలో ప్రముఖ దర్శకుడు కోడిరామకృష్ణ చూపిస్తున్నారు. పాత్ర పరంగా తాను అందులో లీనమై నటిస్తుండటం వల్ల సహజంగానే తనకు కన్నీళ్లు వస్తున్నాయని మీనా చెప్పింది. మరోసారి తన 'టాలెంట్'ను నిరూపించు కోవడానికి 'పంజరం'లో అవకాశమొచ్చిందని సంబర పడుతోంది మీనా.

ఎస్.ఆర్.ఆర్. (హైదరాబాదు)




పెరుగు తయారయ్యాక దానిపై మిగిలే నీటి తేటకు ఎయిడ్స్ వ్యాధిని నిరోధించే శక్తి ఉందని ఇటీవల పరిశోధనల్లో తేలింది. ఈ పెరుగు తేటను విరివిగా ఉపయోగించి ఆయింట్‌మెంట్‌ను తయారుచేసి వాడితే ఎయిడ్స్ ప్రమాదం ఉండదని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ పెరుగు తేటలోని బి-69 అనే పదార్థానికి ఎయిడ్స్ కారక సెల్స్‌ను నిరోధించే సామర్థ్యం ఉందని రుజువైంది.

న్యూయార్క్ బ్లడ్ కేంద్రానికి చెందిన శాస్త్రవేత్త ఈ విషయాన్ని కనుగొన్నారు.

-ముద్దా రమణమూర్తి